క్లుప్తంగా

భీమవరంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కృషి చేయాలి



కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, అంజిబాబులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణానికి ఎయిర్ పోర్ట్ తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని అవసరమైన ల్యాండ్‌ను సమకూరుస్తామని అనుమతులకు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గునుపూడిలోని నల్లం వారి కళ్యాణ మండపంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబుకు ఏర్పాటు చేసిన ఆత్మీయ పౌర సత్కార సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నల్లం వెంకట నాగేశ్వరరావు, మెంటే పార్థసారధి, కోళ్ల నాగేశ్వరరావు, మల్లినీడి తిరుమల రావు (బాబి), తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపంలా దళితవాడ



దళిత వాడలో రోడ్డుపై నిలిచిపోయిన నీటిలోను సంచరిస్తున్న దళిత మహిళలు

పాలకోడేరు: మోగల్లు దళితవాడ మురికి కూపంలా మారింది. దళితులు నిత్యం వర్షం నీటిలోనే నడవాల్సిన దుస్థితి నెలకొంది. 20 ఏళ్ల క్రితం అక్కడ సిమెంట్ రోడ్డు వేశారు. కొంత కాలానికి అది శిథిలమయ్యింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు ఎంతో మొర పెట్టుకుని, ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసుకోగా, చివరకు సిమెంట్ రోడ్డు మంజూరు చేశారు. అయితే నిధులు తక్కువ వచ్చాయంటూ సగం రోడ్డు వేసి, మిగిలిన సగం అలాగే వదిలేశారు. దీంతో వర్షపు నీళ్లన్నీ పల్లపు ప్రదేశంలోకి వచ్చి అక్కడ నిలబడి పోతున్నాయి. వర్షం వచ్చినా రాకపోయినా నీళ్లు మాత్రం అక్కడే తిష్ట వేస్తుండడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఆ నీటిలోనే సంచరిస్తున్నామని స్థానికులు వాపోతున్నారు.

కాగడా ప్రదర్శన ఆనంద దాయకం



నంద్యాల చల్లారావు, ఆదర్శ రైతు, కుప్పనపూడి

ఆకివీడు: దేశ వ్యాప్తంగా కృషి విజ్ఞాన కేంద్రం స్వర్ణోత్సవాలు నిర్వహిస్తుందని, దానిలో భాగంగా ఉండి కేవీకే స్వర్ణోత్సవ కాగడా ప్రదర్శన తనతో చేయించడం ఆనంద దాయకమని, ఆదర్శ రైతు నంద్యాల చల్లారావు చెప్పారు. కేవీకే స్వర్ణోత్సవ కాగడా ప్రదర్శన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆకివీడు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 1974లో పాండిచ్చేరిలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిందని చెప్పారు. 50 ఏళ్ల పూర్తి చేసుకున్న కేవీకే దేశ వ్యాప్తంగా 371 కేంద్రాలతో నడుస్తోందన్నారు. వరి సాగుపై నూతన పద్ధతుల్ని చేపడుతూ, నూతన విధానాల్ని ఆవిష్కరించి, అధిక దిగుబడుల సాధనలో రైతులకు సూచనలిస్తూ కేవీకే తన ప్రతిభను చాటుకుంటుందని చల్లారావు చెప్పారు. స్వర్ణోత్సవాలు సందర్భంగా ఉండి కేవీకే విశ్రాంత శాస్త్రవేత్తలు సూర్యనారాయణ, జగన్నాథరాజు, శాస్త్రవేత్తలు మల్లిఖార్జునరావు, డబోరా, శ్రీనివాస్, వ్యవసాయాధికారిణి సంధ్యారాణిని ఈ సందర్భంగా సత్కరించినట్లు ఆయన వివరించారు.

విశ్రాంత ఎంఈవో గాంధీరెడ్డి మృతి



మోరా గాంధీరెడ్డి

ఆకివీడు: మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన ఎంఈవో మోరా గాంధీరెడ్డి శనివారం రాత్రి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు పార్థసారథి రెడ్డి ఉపాధ్యాయుడిగా, రెండో కుమారుడు మోరా శ్రీనివాసరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకుడిగా, మాజీ వార్డు సభ్యుడిగా ఉన్నారు. ఆయన కోడలు మోరా జ్యోతిరెడ్డి మెప్మా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌ను అందించిన గాంధీరెడ్డి మృతి పట్ల నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ మాజీ చైర్మన్లు మోటుపల్లి గంగాధరరావు, వానపల్లి బాబూరావు, ఎస్కే రసూల్ బీబీ హుస్సేన్, కేశిరెడ్డి మురళీ, జగ్గురోతు విజయ్ కుమార్, పుప్పాల పండు, అంబటి రమేష్, డీవీ.రమణమూర్తి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

జన హృదయ నేతకు ఘన నివాళి

- ప్రజా పాలనలో మహానేత వైఎస్సార్ ప్రత్యేక ముద్ర
- శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

భీమవరం: ప్రజా పాలనలో మహానేత, ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక ముద్రతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా జనహృదయ నేతకు ఘన నివాళి అర్పించారు.భీమవరం పట్టణంలోని గునుపూడిలో సోమవారం మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తండ్రి బాటలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారని మోషేన్‌రాజు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే అన్నదానం నిర్వహించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, మావుళ్లమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడె యుగంధర్, కొయ్యే సుందరరాజు, జంగం మాణిక్యాలరావు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే ఏసుబాబు, బోకూరి విజయ రాజు, నందమూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

భీమవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్యంరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసిన ఘనత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనన్నారు. నాగకేశవ్ బాబు, బోణం రవికుమార్, రామరాజు, చింతా అదిశేషు, కొల్లు సత్య శ్రీనివాస్, సోడదాసి గంగయ్య, సోడదాసి సిల్వియా, పి.రత్నమణి, ఎ.మార్థమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నర్సయ్య అగ్రహారంలో..

పట్టణం నర్సయ్య అగ్రహారంలో సోమవారం మాజీ కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పేరిచర్ల సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణంరాజు, కుప్పిరి వంశీకృష్ణ, రుద్రాక్షల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జలయజ్ఞ ప్రధాత వైఎస్సార్:

భీమవరం అర్బన్: జలయజ్ఞం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ ఇలా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతుల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని సర్పంచ్‌లు బూరబత్తుల రామ్మూర్తి, కేతా నాగబాబు, జుత్తిగ కనకదుర్గా వర ప్రసాద్, అన్నారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్, మాజీ ఉప సర్పంచ్ అల్లూరి రవికుమార్ రాజు, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వర్లు, పెచ్చెట్టి సత్యనారాయణ, చందు నాని, పుట్ల ప్రశాంత్, గూడపాటి మిల్టన్, తదితరులు పాల్గొన్నారు.

కారణ జన్ముడు మహానేత రాజశేఖరుడు:

ఉండి: ప్రజలకు మంచి చేసి వారి ప్రాణాలను కాపాడేందుకే మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పుట్టారని ఆయన కారణజన్ముడని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. సోమవారం మహానేత వైఎస్సార్ 75వ జయంతి వేడుకలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, యేడిద వెంకటేశ్వరరావు, కమతం బెనర్జీ, గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, గలావిల్లి ధనుంజయ, జి.సుందర్ కుమార్, రాయి సతీష్, కరిమెరక మల్లిఖార్జునరావు, కొల్రపాటి అనిత, కరిమెరక శివనాగరాజు, బడుగు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఉణుదుర్రులో:

వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి గొర్రుముచ్చు సుందర్ కుమార్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్, మెయిన్ స్కూల్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో:

వీరవాసరం: పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తెలిపారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా వీరవాసరం మండలంలోని నవుడూరు జంక్షన్‌లో పెద్ద ఎత్తున కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడిన మహనీయుడు వైఎస్సార్ అని గుర్తు చేశారు. అనంతరం జై వైఎస్సార్, జై జై వైఎస్సార్ అంటూ నినదించారు. సుమారు 250 మంది వద్దులకు చీరలు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వర రావు, గోల గాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్ కుమార్ ,గూడూరు ఓంకారం, వీరవల్లి శ్రీనివాసరావు, కోడే అప్పారావు, నూకల కనకారావు, బొంతు రమేష్, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు:

పాలకోడేరు: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరంజీవిగా నిలిచి ఉన్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు అన్నారు. మండలంలోని విస్సాకోడేరు, కుముదవల్లి, తదితర గ్రామాల్లో ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. కునాధరాజు రామచంద్రరాజు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, రంగరాజు, కృష్ణంరాజు, కొండేటి లాజరు, పోతురాజు అశోక్ కుమార్, పాలు, పోతురాజు ఏసేపు, గండి నాని, మామిడిశెట్టి లక్ష్మణ్, ఎస్కే రామరాజు, పెనుమాల రిచీ, తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో మహానేత రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్న కొయ్యే మోషేన్‌రాజు, నాయకులు



యనమదుర్రు మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



ఉండిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎసాసర్‌సీపీ నాయకులు, అభిమానులు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మహానేత వైఎస్సార్ చిరస్మరణీయుడు



సిద్ధాపురంలో చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు

ఆకివీడు: తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు అన్నారు. మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చీరలు పంచి పెట్టారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం కోసం వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబ పరిపాలనలోనే ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. అనంతరం ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడారు. గుండా సుందర రామనాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ కమిటీ అధ్యక్షులు అంబటి రమేష్, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కిల్లి రామకృష్ణ, కేశిరెడ్డి మురళీ, జీ.ధనరాజు, జంపన సత్యనారాయణరాజు, మన్నే పోతరాజు, కుంకట్ల దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాళ్ల: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సంక్షేమ సారథి మహానేత వైఎస్ రాశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం పెదఆమిరంలో కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ పశ్చిమ సోమేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య ప్రధాత, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజలకు చేసిన సేవలను ఎప్పటికీ మరువరన్నారు. కలవపూడి సొసైటీ మాజీ అధ్యక్షులు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, వేగేశ్న జయ రామకష్ణంరాజు మండల కన్వీనర్ గణేశ్న రాంబాబులు మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలకు మేలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. మండల నాయకులు వీరమల్లు బోసు, రుద్రరాజు రామకృష్ణంరాజు, జవ్వాది సత్యనారాయణ, కటారి లక్ష్మీపతి రాజు, బిరుదు గడ్డ గంగాధర్, గుండు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



నర్సయ్య అగ్రహారంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



ఉణుదుర్రులో మహానేత వైఎస్సార్ జయంతికి విద్యార్థులకు స్వీట్లు పంచుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కుముదవల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు కొండేటి లాజరు, తదితరులు



పాలకోడేరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, తదితరులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి

- రూ.90 కోట్లతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం
- మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): నాడు చంద్రబాబు ప్రభుత్వంలో భీమవరం అభివృద్ధికి దూరంగా ఉంది. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో భీమవరం పట్టణం అభివృద్ధికి చిరునామాగా మార్చారు. పట్టణంలో వార్డు వార్డున అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు సంబంధించి పనులు చేసి నేడు భీమవరం పట్టణంలో ఏ వార్డుకు వెళ్లినా సీసీరోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర అభివృద్ధి పనులు కనిపిస్తాయి. గతంలో మున్సిపల్ పాలకవర్గం ఉండి కూడా పట్టణాన్ని అభివృద్ధి చేయలేదు. దీంతో అధ్వాన రోడ్లు, డ్రెయిన్లతో పట్టణ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. నేడు పట్టణ ప్రజలకు ఆ బాధలు లేవు. డ్రెయిన్లలో సిల్ట్ తొలగింపు దగ్గర నుంచి సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం వరకు అన్నీ వైఎస్సార్ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగాయి.

రూ.90 కోట్లతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం:

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 5 సంవత్సరాల్లో మున్సిపాలిటీ నిధులు రూ.90 కోట్లతో భీమవరం పట్టణంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల అభివృద్ధి పనులు చేశారు. గతంలో అధ్వానంగా ఉన్న రోడ్లు అన్నింటిని కూడా అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో జరగని విధంగా రోడ్లు అభివృద్ధి చేసి భీమవరాన్ని ఆదర్శవతంగా నిలిచేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేసింది.

పట్టణ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కృషి:

భీమవరం పట్టణ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేసిన కృషి ప్రశంసనీయం. ఆయన ఎమ్మెల్యే అయిన నాటి నుంచి తిరిగి ఎన్నికల కోడ్ వచ్చే వరకు పట్టణాభివృద్ధి ధ్యేయంగా పని చేశారు. ప్రతీ సంవత్సరం వర్షకాలం ముందు డ్రెయిన్లు సిల్ట్ తొలగింపు పనులు చేయించారు. ప్రజాభీష్టం మేరకు వారికి కావలసిన విధంగా రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరాకు సంబంధించి పనులు చేయించారు.

తోట సీతారామలక్ష్మి ఇంటికి వెళ్లే రోడ్డు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే నిర్మాణం:

టీడీపీ నాయకురాలు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఇంటికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండేది. నాడు చంద్రబాబు ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా అంజిబాబు, మున్సిపల్ చైర్మన్‌గా చినబాబు, ఎంపీగా సీతారామలక్ష్మి ఉండి కూడా రోడ్డు అభివృద్ధి చేసి నూతన రోడ్డు వేయలేదు. కాని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పార్టీలు చూడకుండా ఆ ప్రాంత ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని సుమారు రూ.80 లక్షలతో సీసీ రోడ్డు వేయించారు. పట్టణ అభివృద్ధి, రోడ్ల సమస్య పరిష్కారం లక్ష్యంగా గ్రంధి శ్రీనివాస్ పని చేశారని చెప్పడానికి ఇదే నిదర్శనం.

బైపాస్ రోడ్డుకు మోక్షం

భీమవరం బైపాస్ రోడ్డు గోతులతో అధ్వానంగా ఉండేది. వాహనాలు గోతుల్లో దిగబడి ముందుకు కదిలే పరిస్థితి ఉండేది కాదు. దీనిపై స్పందించిన నాటి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షించి రూ.3.65 కోట్ల నిధులు మంజూరు చేయించి 2.66 కిలోమీటర్ల మేర రోడ్డు పటిష్టం చేయించి సీసీ రోడ్డు, బీటీ రోడ్డు వేయించారు. నేడు వాహనదారులు ఇబ్బందులు లేకుండా సాఫీగా ప్రయాణం చేస్తున్నారు.

వేగంగా తాడేరు వంతెన నిర్మాణం పూర్తి


భీమవరం, తాడేరు వంతెన సమస్యను నాడు సీఎంగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గ్రంధి శ్రీనివాస్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. సుమారు రూ.2.30 కోట్లతో వేగంగా వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. నూతనంగా వంతెన నిర్మాణం చేయడంతో ఇటు భీమవరం నియోజకవర్గం, అటు నర్సాపురం నియోజవర్గ ప్రజలకు మేలు కలిగింది.




బైపాస్ రోడ్డు నాడు టీడీపీ ప్రభుత్వంలో గోతుల మయం




వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వేసిన నూతన రోడ్డు



మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ఇంటికి వెళ్లే మార్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వేసిన సీసీ రోడ్డు



35 వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బీటీ రోడ్డు



భీమవరం ఆర్టీసీ డిపో వద్ద వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నూతన సీసీ రోడ్డు

12 నుంచి గరికపాటి ప్రవచనాలు

భీమవరం: పట్టణం ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం (త్యాగరాజ భవనం)లో ఈ నెల 12, 13, 14 తేదీల్లో మహా సహస్రావధాని గరికపాటి నర్సింహారావుతో శ్రవణ కుమారుడి కథ ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ప్రిన్సిపల్ దాయన సురేష్ చంద్రజీ సోమవారం చెప్పారు. ప్రవచనాలు ప్రతీ రోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు.

రహదారిపై మట్టి తొలగింపు



రోడ్‌పై మట్టిని తొలగిస్తున్న దృశ్యం

కాళ్ల: కోమటిగుంట పంచాయతీలోని సూర్యారావుపేట రహదారిపై మట్టిని తొలగించి స్థానికులకు, ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ బోణం భాగ్యశ్రీ శివకుమార్ తెలిపారు. సూర్యారావుపేట వెళ్లే రహదారి నుంచి ఇటీవల మట్టి రవాణా చేశారు. మట్టి తరలించే సమయంలో వాహనాల నుంచి మట్టి జారి పడింది. ప్రస్తుతం వర్షాలు కురవడంతో ఆ రహదారి వెంట వెళ్లేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జేసీబీ ఏర్పాటు చేసి రహదారిపై మట్టిని సోమవారం తొలగించి ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. పనులను బోనం శివకుమార్ పరిశీలించారు.